
కొత్త రచయితలు

# తరతరాల తండ్రికథ



— పురిజాల సుధాకర్

అరటి చెట్టుకున్న గెలను కోద్దామని జగన్నాథం గారు, కొడుకు చంద్రం 'వద్దు నాలుగు రోజులు పోనీయండి' అని నూతి దగ్గర కెళ్లగా నిస్సహాయంగా వుండిపోయారు.

ఈ వారం

బహుమతి పొందిన కథ

''అద్దాల్లోవున్నప్పుడు బిడ్డలు'' అనుకుని పడక కుర్చీ దగ్గరకెళ్లారాయన. జగన్నాథం గారికి ఏభయి ఎనిమిదేళ్లు.

అతను ఏభయి అయిదేళ్లకే రిటైర్ అయ్యాడు.

మాసిన గెడ్డంతో మాసిన లాల్చీ పంచెతో, ప త్వారం కళ్లజోడుతో నీరసంగా వుంటారాయన.

అతని భార్య కాంతం

ఆరుగురు సంతానం

అతని కంటే ఎక్కువ వయసే వున్న సొంత ఇల్లు.

జీవితం కొందరికి పూల బాటయితే కొందరికి ముళ్ల బాట

జగన్నాథంగారి జీవితం మాత్రం రాళ్లబాట

రామం, చంద్రం, సూర్యం, అవధాని, రాజా, మూర్తి వీళ్ల పుత్రరత్నాలు. రామం అందరిలో పెద్దవాడు. బిఏ చదివాడు. రాజ్యాన్ని ప్రేమించాడు. చంద్రం రెండవవాడు— షోకిల్లా రాయుడు సూర్యం, అవధాని ఇంటర్ నాలుగేళ్లనుంచీ చదువుతున్నారు. రాజా టెంత్ వెలగబెడ్తున్నాడు. మూర్తి పిల్లకపి—

కుటుంబ నియంత్రణ పాటించకుండా ఆరుగుర్ని పుట్టించిన జగన్నథంగారిపై ఎక్కువ కోపం కాంతానికి.

*   ***   *

'తలనొప్పిగా వుంది కాస్త కాఫీ పెట్టిస్తావా' క గం భయంతోనే అడిగారాయన.

'వీధిలోకి వెళ్లారుగదా.. తాగలేకపోయారా వంట వేయద్దూ, ఇప్పటికే పన్నెండు దాటింది. వం టింటి లోకివెళ్లిందావిడ.

''పంచదార కూడా తెచ్చాను'' వంటింటిలోకి వెళ్లి అన్నారు.

'మీకు బుద్ధీ జ్ఞానం వుందా? ఈ సమయంలో కాఫీ ఏంటి? వంట అయితే భోజనం చేయరా?' అందామె.

కూర్చీలో కూలబడ్డారు.

'ఒరేయ్ మూర్తి తల కాస్తపట్టరా?'

''ఇప్పుడా నే పట్టను'' నిష్కర్షగా తేల్చేశాడు.

అంతలో బట్టలషాపు గుమస్తా వచ్చాడు.

'మీ కోసం ఎన్నిసార్లు తిరగాలి? జోళ్లు అరుగుతున్నాయి' అరిచాడు.

'ఈ నెల పెన్షన్ అందాక జమ చేస్తాను' అన్నాడు.

'అంత తీర్చలేని వాళ్లు అరువెందుకు తీసుకోవ

మో! అరువు దొరికితే ఏనుగును కొనేసే రకాలు. వీళ్ల మట్టు తిరగలేక చస్తున్నాను. అక్కడ షావుకారు చివాట్లు'' విసురుగా వెళ్ళిపోయారు.

ఈ రాద్ధాంతంతో తలనొప్పి తీవ్రం అయ్యింది.

ఉదయం గొంతులో పోసుకున్న గ్లాసుడు కాఫీ—

అంతే—

ఒంటి గంటవుతున్నా మరేం లేదు.

* *** *

''లేవండి'' కాంతం పిలిచింది.

సమయం రెండున్నర

నూతి దగ్గర కాళ్లు కడుక్కుని వంటింట్లో కొచ్చారు.

అన్నం— ఆవకాయ పిండి వడ్డించిందావిడ.

''కూరలేదా''

''అయిపోయింది''

బంగాలా దుంపలకూర ఎంతో ఇష్టం అయినా అయిపోయింది.

ఆకలి రుచి ఎరగదు.

ఏదోలా భోజనం ముగించాడు.

* *** *

''నేను రాప్అండ్శ్యాప్ కంపెనీలో జాబకు అప్లై చేస్తున్నాను మనకి ఎలాగూ రికమండేషన్ లేదు, రెండు వేలిస్తే జాబ్ వస్తుంది' అన్నాడు.

''రెండువేలా? నేనెక్కడి నుంచి తేనూ?'' అన్నారాయన.

'మీరు తేలేరు. కాని రామనాథంగారి కూతుర్ని పెళ్లి చేసుకుంటే అతనే చూసుకుంటారు' అన్నాడు.

''.....''

''తండ్రికాబట్టి ఓసారి చెప్పడం బాధ్యత కాబట్టి చెప్తున్నాను. నేను వాళ్ల అమ్మాయిని ప్రేమించాను. పెళ్లి చేసుకుంటాను. అందుకే అడ్వాన్సు అడగండి అసలు విషయం చెప్పాడు రాము.

''నువ్వు అడగొచ్చుగా''

''మీరు పెద్దవారని''

''ఇన్నాళ్లులేని విలువ ఇప్పుడెందుకో''

'మీకు అడుక్కు తినడం అలవాటు— నాకది చేత కాదు— అందుకే అడగండి'

స్థాణువులా వుండిపోయారాయన.

* *** *

'రాజ్యం నువ్వులేని నా బ్రతుకు శూన్యం అయ్యింది' కలవరించాడు రామయ్య.

'ఏరా పెద్దాడా మీ నాన్నని డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లు— నేను పేరంటానికి వెళ్లాలి' అందావిడ వెళుతుంటే.

రామయ్య లేచాడు

''జ్వరం వచ్చిందా నాన్న'' అడిగాడు కొడుకు

'ఊ' నీరసంగా మూలిగారాయన.

రేపు తగ్గకపోతే క్లినిక్ కు తీసుకెళ్తాను. గబ గబా వెళ్లిపోయాడు.

ఆరుగురు కొడుకులు, భార్యవున్నా 'ఒంటరి' అతను.

దగ్గు తెరలు తెరలుగా వస్తోందతనికి.

* *** *

రాత్రి భోజనాల సమయం

పక్షులన్నీ గూటికి చేరినట్లు అందరూ ఇంటికి చేరారు. హాయిగా కబుర్లాడుకుని భోజనం ముగించారు

ఎవరూ తండ్రి విషయం ఎత్తనేలేదు.

భోజనాలు ముగిసిన అరగంటకు కాంతం మిరియాల కషాయంతో వచ్చింది.

'లెండి— కషాయం తాగండి'విచారం ఏమాత్రం లేదామెకు.

నీరసంగా లేచి కూర్చుని కషాయం తాగారాయన.

కషాయం కంటే తన బ్రతుకే ఎక్కువ చేదు అనిపించింది ఆయనకు.

* *** *

మర్నాడు.

కాఫీలు తాగేసి రాచకార్యాలు మునిగిపోతున్నట్లు వెళ్లిపోయారు కొడుకులు. 'క్లినిక్ కువెళ్తారేమో గదా అలా కూర తెచ్చేయండి'' సంచీ విసిరిందామె.

అతనికి ఒక్కసారి గతం గుర్తొచ్చింది.

ఆరోజు—

వర్షంలో తడిసి ముద్దయిపోయి వచ్చిన తన తండ్రి తల తుడుమకని మంచం మీద వాలిపోయాడు. తీవ్రమయిన జ్వరం. అయినా తల్లికాని అన్నలు కాని పట్టించుకోలేదు. కేవలం నిర్లక్ష్యం.

అలా అయిదు రోజులు గడిచింది.

ఆరో రోజు—

అన్నయ్యలిద్దరూ పెళ్లినుంచి వచ్చేసరికి.

శవం మీద పడి భోరున ఏడ్చింది అమ్మ.

ఇప్పుడు భార్యా, ఆరుగురు కొడుకులున్నా ఒక్కరూ పట్టించుకోవడంలేదు తన తండ్రి కథే ఎదురయింది తనకి.

రేపు వీళ్లకీ నాలాంటి కథే ఎదురౌతుంది. అంతే అని కళ్లనుంచి అశ్రువులు జారాయి.

సంచీ పట్టుకుని నీరసంగా కదిలారాయన.

○

## 2090లో



ఇప్పటికి సరిగ్గా వందేళ్ళ తర్వాత అంటే 2090లో —

రుుష్ కి పాతికేళ్ళ వయసొచ్చినా అతడి తల్లిదండ్రులు తగినంత కన్యాశుల్కం ఇవ్వలేక పోవడంతో అతడికి పెళ్ళికాక వారికి గుండెల మీద గ్యాస్ స్టవ్ లా తయారయ్యాడు. అయినా ఇంటి పన్లూ, వంట పన్లూ చేస్తూ వారికి సహాయపడే

శర్మ. సి హెచ్

వాడు. అయితే బజార్లోకి వెళ్తే రౌడీ ఆడపిల్లలు తనను ఏడిపించి శీలాన్ని దోచుకుంటారనే భయంతో బయటికి సాధారణంగా వెళ్ళేవాడు కాడు. ఇలా ఉండగా ఒక రోజు రుుష్ సెకండ్ షో సినిమా కెళ్ళి ఒంటరిగా తిరిగి వస్తుండగా ఎక్కడి నుంచో నలుగురమ్మాయిలు బుల్లెట్లమీద వచ్చి అతడి ముందాగారు. అందులో ఒకమ్మాయి రుుష్ నిచూసి కన్నుగొట్టగా, మరో అమ్మాయి ఈలవేసి గోల చేయసాగింది. మిగతా ఇద్దరూ అతన్ని ఎడాపెడా ముద్దుల్తో చంపేస్తున్నారు. రుుష్ వాళ్ళ నుంచి తప్పించుకోవడానికి సకల ప్రయత్నం చేశాడు. కానీ అక్కడున్న పరిస్థితిని చూస్తుంటే వాళ్ళు రుుష్ ని రేప్ చేయడానికే వచ్చినట్టున్నారు. హఠాత్తుగా రుుష్ బుర్రలో ఒక ఆలోచన తళుక్కుమంది. వెంటనే రుుష్ వాళ్ళ నుద్దేశించి —''నా మానం మీకు అర్పించడానికి నేను సిద్ధమే. కానీ నాకు ఎయిడ్స్ వ్యాధి ఉంది. ఆ తర్వాత మీ ఇష్టం' అన్నాడు దీనంగా.

అమ్మో! ఎయిడ్స్... ఎయిడ్స్... అంటూ వెనక్కి తిరిగి చూడకుండా మరీ వెళ్ళిపోయారా నలుగురు అమ్మాయిలు!